విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ప్రకృతి వైపరీత్యాలపై అప్రమత్తం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని, అవసరమైనప్పుడు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ప్రకృతి వైపరీత్యాలు, మంచినీటి సరఫరా, గృహ నిర్మాణం, రి సర్వే తదితర అంశాలపై సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివారం జిల్లాలో కురిసిన వర్షాలకు ఆస్తి ప్రాణ నష్ట వివరాలు, దెబ్బతిన్న పంటల వివరాలు సంబంధిత ఆర్డిఓలను అడిగి తెలుసుకున్నారు. చల్లపల్లి, అవనిగడ్డ, కృత్తివెన్ను మండలాల్లో మొత్తం నలుగురు వ్యక్తులు చనిపోయారని మచిలీపట్నం ఆర్డిఓ ఐ కిషోర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఉంటే తక్షణమే స్పందించి తగిన సహాయ చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దారులు పాల్గొన్నారు.

పాఠశాలలో సామాజిక తనిఖీలు : ఎంఈఓ శేఖర్‌సింగ్

విశాలాంధ్ర-గుడివాడ : పాఠశాల సామాజిక తనిఖీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని ఫాదర్ బియాంకి బాలికల పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి బీఎస్సి శేఖర్‌సింగ్ అధ్యక్షత వహించగా ఆర్పీగా సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. సీఎంఓ గోపాలరావు ఐఈ కోఆర్డినేటర్ రాంబాబులు పాఠశాల తనిఖీలపై పాఠశాల హెచ్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అనేక విప్లవాత్మక చర్యలను చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలల్లో జరిగే వివిధ రకాల కార్యక్రమాల అమలు నిర్వహణ తీరును పరిశీలించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తల్లిదండ్రుల కమిటీ చేత తనిఖీ చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ సంస్థల బలోపేతంతో అభివృద్ధి

విశాలాంధ్ర మచిలీపట్నం : పంచాయతీరాజ్ సంస్థల బలోపేతంతో అభివృద్ధి సాధించవచ్చని, ఆ దిశగా సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు కోరారు. సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంను పురస్కరించుకొని కలెక్టరేట్లోని స్పందన సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని), జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ లతో కలసి పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో అభివృద్ధి, ప్రగతి సాధించిన జిల్లాలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచ్లను, కార్యదర్శులను దుశ్శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి, వృద్ధిని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. అందులో భాగంగా పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గ్రామం, ఆరోగ్యవంతమైన గ్రామం, బాలహిత గ్రామం, నీటి సమృద్ధిగల గ్రామం, పరిశుభ్రమైన హరిత గ్రామం, స్వయం సంవృద్ధి మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం, సామాజికంగా సురక్షితమైన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళాహిత గ్రామం వంటి 9 ప్రధాన అంశాల్లో 2021-22 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరచిన 13 పంచాయతీలకు జిల్లా స్థాయి పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్ డిఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ .ప్రసాద్, డ్వామా పీడీ జీవి. సూర్యనారాయణ, సర్పంచ్ లు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి సబ్ డివిజన్ పరిధిలో 12 పాఠశాలలకు ఇంటర్నెట్

విశాలాంధ్ర-కూచిపూడి : టెలిఫోన్ శాఖ చల్లపల్లి సబ్ డివిజన్లోని ఆరు మండలాల్లో తొలిసారిగా 12 పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరంలో తొలిసారిగా ఇంటర్నెట్ సౌకర్యంను ప్రభుత్వం కల్పించిందని చల్లపల్లి ఎస్ డి ఓ టి (డి ఈ) బి .రాకేష్ తెలిపారు. మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూలుకు మంజూరైన ఇంటర్నెట్ కనెక్షన్ ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నే లక్ష్మీ కుమారి తో కలిసి సోమవారం ప్రారంభించారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : నరసంపాలెం దళితవాడలో అగ్ని ప్రమాదానికి గురైన రెండు గృహ యజమానులకు సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ తమ వంతు సహకారం అందించింది. రూ..3 వేలు నగదు ను రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షులు గానున్న తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ చేతుల మీదుగా భావితులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎక్కడ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ ఎంసీ నెంబర్, భవ మండల శాఖ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సభ్యులు డి వివి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ హనుమకుమార్, గొరిపర్తి వెంకటరమణ, కత్తిక రామాంజనేయులు,కోనేరు రాజేంద్రప్రసాద్, దోనేపూడి శివరామయ్య, మద్దాల కామేశ్వరరావు, మొవ్వ2 సచివాలయ వీఆర్వో వి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని పారదోలి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని పారదోలి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ పిలుపునిచ్చారు. మొవ్వ మండలం కూచిపూడి సెంటర్లో సోమవారం నిర్వహించిన ప్రచార భేరి సభలో పాల్గొని ప్రసంగించారు. సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, పెద్దముత్తేవి శ్యాంసన్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగిస్తున్న ఏకపక్ష నిర్ణయాలు, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, రైతు వ్యతిరేక విధానాలు ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రజల ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకులను, ప్రభుత్వ రంగ పరిశ్రమలను, ఓడరేవులనే కాకుండా అందరికీ అన్నంపెట్టే వ్యవసాయాన్ని సైతం మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తోందని విరుచుకుపడ్డారు. దేశంలోని అత్యంత విలువైన అడవులను, భూములను, విద్యుత్ ప్రాజెక్టులను, గనులను కార్పొరేటర్లకు అక్రమంగా కట్టబెడుతూ ఉందని పేర్కొన్నారు. పేదలకు సామాన్య ప్రజలకు అండదండలుగా ఉండాల్సిన ప్రభుత్వం వారి మీదే మోయలేనంత భారాలను మోపుతోందని పేర్కొంటూ గ్యాస్ బండ గుదిబండగా మారిందని, కరెంట్ బిల్లు ముట్టుకుంటేనే షాకులు కొడుతున్నాయని, పెరిగిపోతున్న పెట్రోల్ డీజిల్ ధరలు పేదల బతుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ఆచరణ శూన్యంగానే మారిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ పరిపాలన మోదీ 30 దొంగలు మాదిరిగా కొనసాగుతుందని విమర్శించారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెట్టి చోద్యం చూస్తున్న మోదీని తరిమికొట్టే ఆ సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో పరిస్థితి కూడా అందుకు భిన్నంగా లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ దశలో ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరం కలిసి ముందడుగు వేసి మనఐక్యతను పరిరక్షించు కోవడం కాకుండా రాష్ట్ర హక్కులను సాధించుకుందామని ప్రజలందరికీ దుర్భరంగా మారిన కేంద్ర మతోన్మాద మోదీ ప్రభుత్వం సాగనంపుదామని, ప్రజల పాలిట పీడకలగా మారిన కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను ఓడిద్దామని, దేశ స్వాతంత్ర్యాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. దీనికి ప్రతి ఒక్కరు నడుం బిగించి కదలాలని ఆకాంక్షించారు. సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు స్వాగతం పలికి ప్రసంగించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి తాతయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు కొండా నాగేశ్వరరావు (కూచిపూడి), బోరుకాటి నరసింహారాజు,(కోసూరు), సీపీఐ సభ్యులు ప్రాజ్ఞల మేల్ రాజ్, దగాని సురేంద్రలు, సీపీఎం మండల సభ్యులు కాకి రాజశేఖర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ముందుగా సీపీఐ నాయకులు పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా సభాస్థలికి తరలివచ్చి, అనంతరం ప్రచార భేరి కరపత్రాలను పంపిణీ చేశారు.

బీజేపీకి తగిన బుద్ధి చెప్పండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ పాలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. సోమవారం ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా రాజ పేటలో గడప గడపకు తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు నష్టాల బాటలో పెట్టి కార్పొరేటర్ సంస్థలకు దోచిపెడుతున్నారని, ఈ విధానాన్ని తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర విధానంతో మన రాష్ట్రానికి ఊహించలేని నష్టం జరిగిందని, కేంద్రంపై ఒత్తిడి చేయాల్సిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మోదీకి భజనచేస్తున్నారే తప్పా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల గురించి యువత గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి ఓడుగు రత్నకుమారి, కొడాలి శర్మ, కొడాలి సుజాత, బూర భవాని, సిహెచ్ రాజేష్, చంద్ర పాల్, రమణ, తురక లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్య సాకారానికి వైసీపీ కృషి

విశాలాంధ్ర-పమిడిముక్కల: పల్లెలను ప్రగతి పథకం లో నడిపించే దిశగా మన జగనన్న ప్రభుత్వ పాలనతోనే సాధ్యమని ఎంపీపీ కాసాని వేద సుప్రజా అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య దిశగా మన ముఖ్యమంత్రి పాలన ప్రజా హితంగా సాగుతోందని అన్నారు. యంపిడిఒ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ దగ్గర నుండి పండు ముసలి వరకు వివిధ సంక్షేమ పథకాలు రూపంలో అందిస్తూ, పల్లె ప్రజల ఆర్థికాభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇఒపిఆర్డి విజయ కుమార్, వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ మాట్లాడారు. మండలంలో ఉత్తమ ఆరోగ్య, సుపరిపాలన పంచాయతీగా రాష్ట్ర స్థాయి కి ఎంపికైన చోరగుడి, ఉత్తమ పంచాయితీ లుగా ఎంపికైన తాడంకి (స్వయం సమృద్ధి) ఫత్తేలంక (సామాజిక బాధ్యత) వీరంకి (మహిళల స్నేహపూర్వక) లలో ఎంపికై నందుకు ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శిలను సత్కరించారు.

మొవ్వ మండలంలో పది పంచాయతీలకు 27 అవార్డులు.

విశాలాంధ్ర-కూచిపూడి : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం అవార్డులు సాధించిన పంచాయతీ సర్పంచ్.లను, కార్యదర్శులను అధికారులు సన్మానం చేసి అభినందించారు. మండలంలో అత్యధిక అవార్డులు ఎనిమిది పెదసనగల్లు గ్రామపంచాయతీ సాధించుకోగా మొవ్వ ఐదు, గూడపాడు, పెదపూడి మూడేసి చొప్పున, యద్దనపూడి, నిడుమోలు రెండేసి చొప్పున, అయ్యంకి, చినముత్తేవి, ముప్పాలెం, వేములమడ ఒక్కొక్క అవార్డును పంచాయతీరాజ్ అంశాలలో సాధించుకున్నాయి. ఆయా సర్పంచ్లను, పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ కొండేటి ఇందిర, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, ఎండిఓ జి సుధా ప్రవీణ్, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ సర్టిఫికెట్లను పంపిణీ చేసి శాలువాలతో పుష్పగుచ్చాలతో సత్కరించారు.

వెంట్రప్రగడ, పాములపాడు పంచాయతీలకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని 19 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రజలకు 9 రకాల సదుపాయాలు కల్పించడంలో నాగపురం సర్పంచి నాగదేసి సుబ్రహ్మణ్యం ఎనిమిది రకాల సదుపాయాలు గ్రామ ప్రజలకు అందించినందుకు గాను ప్రథమ ప్రశంస పత్రమును ఎంపీపీ గోగం సురేష్ చేతులమీదుగా అందుకున్నట్లు మండల ఈవోపీఆర్డి ఎం. నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంట్రప్రగడ, పాములపాడు పంచాయతీలకు ద్వితీయ స్థానం వచ్చినందుకు ఆయా సర్పంచులు అప్పికట్ల ఆశాజ్యోతి, ప్రత్తిపాటి హర్షవర్ధన్లకు ఎంపీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ. సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో జొన్న నీటిపాలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని పలు ప్రాంతాల్లో హఠాత్తుగా కురిసిన వర్షాలకు కళ్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న పంట తడవ కుండా ఉండేందుకు రైతులు సోమవారం నాన అవస్థలు పడ్డారు. మేడూరు, మామిళ్ళపల్లి చోరగుడి కూడేరు లంకపల్లి తదితర గ్రామాలలో రైతులు గింజలన్నింటిని ఒక చోటికి చేర్చి కప్పేందుకు పరదాలు దొరక్క మరికొన్ని చోట్ల మనుషులు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు.కాగ ధాన్యం మిల్లులకి వెళ్ళక రోడ్లపైనే ఉండటంతో వాటిని కాపాడుకునేందుకు రైతులు నాన తంటాలు పడుతున్నారు.

చలివేంద్రం ప్రారంభించిన డీఎస్పీ సత్యానందం

విశాలాంధ్ర-గుడివాడ : శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా ప్రజలకు సేవ చేయడంలో కూడా పోలీసులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని గుడివాడ డిఎస్పి సత్యానందం అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో టూటౌన్, ట్రాఫిక్ పోలీసుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ప్రజా చలివేంద్రాన్ని డిఎస్పి సత్యానందం ప్రారంభించారు. బాటసారులకు ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఎండలు తగ్గేవరకు బస్టాండ్ సెంటర్లో ప్రజా చలివేంద్రం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 2,1 టౌన్ సిఐలు తులసీదర్, గోవిందరాజులు, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, జనసేన ఆర్.కె టౌన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేనేతను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర-పెడన : వైసీపీ ప్రభుత్వం చేనేత కార్మికులను నిర్వీర్యం చేసిందని పేడన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన పట్టణ పరిధిలో 20, 21 వార్డు లో టిడిపి ఆదేశాను సారం ఇదేం కర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమములో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక పెట్రోల్ డీజిల్ అన్ని ధరలు పెరిగిపోయాయని, నిరుద్యోగ యువత భవిష్యత్తు అందకారమైందని కాగిత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం, రాష్ట్ర దేవాంగ సాధికార కమిటీ సభ్యులు యర్రా. నాగరాజు, రాష్ట్ర యువత కార్యదర్శి బెజవాడ నాగరాజు, బొడ్డు ఆనందరావు, పరసా జితేంద్ర, పైడిరాజు, పులి రవి, సేనాపతి అజయ్ కుమార్, మెడక కిషోర్, బూసం. హేమ, వంగపాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీలకు అవార్డులు

విశాలాంధ్ర- చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరంలో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయతీలకు పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాలను సోమవారం అందచేశారు. గ్రామ పంచాయతీ విధులు, సేవలకు సంబంధించి 9 అంశాల్లో సేకరించిన సమాచారం, పనితీరు ఆధారంగా ప్రభుత్వం పంచాయతీలను ఆయా అంశాల్లో అవార్డులకు ఎంపికచేసింది. చల్లపల్లి గ్రామ పంచాయతీ అత్యధికంగా ఏడు అంశాల్లో, పురిటిగడ్డ.. వక్కలగడ్డ ఐదు అంశాల్లో, పాగోలు నాలుగు అంశాల్లో, ఆముదార్లంక మూడు అంశాల్లో, నడకుదురు రెండు అంశాల్లో, లక్ష్మీపురం ఒక అంశంలో మొత్తంగా ఏడు గ్రామ పంచాయతీలు 27 అంశాల్లో అవార్డులను సాధించాయి. ఎంపీపీ కోట విజయ రాధిక, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణిలు ఆయా గ్రామాల సర్పంచ్లు, కార్యదర్శులను దుశ్శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు వల్లూరు ఉమా, మాతంగి రమ్య, తోట శ్రీనివాసరావు, ఇన్చార్జి ఎంపీడీవో అరుణకుమారి, ఈవోఆర్డీ బి. అశోక్ కుమార్, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, కార్యదర్శులు పి.సుకుమార్, ఆకుల సాంబశివరావు, పి.రాంబాబు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

పెనుమూడి శంకరం S/o.లేటు పెనుమూడి వెంకటేశ్వరరావు చల్లపల్లి కృష్ణాజిల్లా నాకు సంబంధించిన ఆర్ఎస్‌నెం : 605/2లో 0.02 సెంట్లు, 520sq లింకులు ఖాళీస్థలం నీకు సంబంధించిన గిఫ్ట్ డీడ్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం :194/2012 తేది : 16-03-2012 జిరాక్స్ నిమిత్తం ఇంటి వద్ద నుండి తీసుకొని వెళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈ అడ్రస్సుకు తెలియ జేయగలరు.

పెనుమూడి శంకరం
S/o. లేటు పెనుమూడి వెంకటేశ్వరరావు
చల్లపల్లి - 9441062468

దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వంతోపాటు దాతలు స్వచ్ఛందంగా ముందు రావాలని ఎంపీపీ అనగాని రవి పిలుపునిచ్చారు సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు సౌఖ్యరార్థం కొలవెంటి రాజకుమారి జ్ఞాపకార్థం ఆమె భర్త కొడాలి జోసెఫ్ 20 వేలువిలువైన 60 బెడ్ షీట్లు ఆరు ఫీల్ కవర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇదే ఆసుపత్రిలో సుమారు ఏడేళ్లు పాటు నర్స్ గా పనిచేసిన రాజకుమారి రోగులకు విశిష్ట సేవలు అందించారని అన్నారు నర్సుగా ఆమె అందించిన సేవలు అమూల్యమని జెడ్పీటిసి సభ్యురాలు అన్నవరపు ఎలిజిబిత్ రాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నేసుందరావు మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ సారమ్మ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు టి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు డీహెచ్ఎఫ్ఎల్)
Piramal
CIN:L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమిటీ బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదుట, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400 070 టి+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం-4, స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి పూర్వపు దివాన్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసి(డీహెచ్ఎఫ్ఎల్)న పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ నోటీసులో పేర్కొన్న బాకీ మొత్తాన్ని సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు కంపెనీ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీత బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన8తో చదువుకునే సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తులను కింద పట్టికలో పేర్కొన్న తేదీలలో దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు రుణగ్రహీత (లు) / హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా కింద వివరించిన బాకీ మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు డీహెచ్ఎఫ్ఎల్) వారికి లోబడి ఉంటుందని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు (స్థిర ఆస్తి)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం	స్వాధీనత తేదీ
1.	APP ID & UNI CODE:- 00836220&02400003641 శాఖ పేరు:-విజయవాడ సత్యనారాయణ కుడిపూడి, డోర్ నెం.13- 266/ఎ, కనక దుర్గా వారి 2వ వీధి, నిజాంపేట్, శక్తి గుడి దగ్గర, మచిలీపట్నం మచిలీపట్నం కృష్ణా(ఓల్డ్), ఆంధ్రప్రదేశ్- 521001 సత్యనారాయణ కుడిపూడి విల్లా నెం.1/11, మురూర్ రోడ్, ఐబిఎం వెనుక, ఆక్స్‌ఫర్డ్ హాస్పిటల్ దగ్గర, అబుదాబి, యూఏఈ, జిప్ కోడ్-29222 సత్యనారాయణ కుడిపూడి ఏడీసీబీ- అవుట్‌సోర్స్ స్టాఫ్, ఏడీసీబీ, ఎఎస్‌సి బిల్డింగ్, మురూర్ రోడ్, ట్రాన్స్ యాడ్ వెనుక, అబుదాబి, యూఏఈ, జిప్ కోడ్-307501 వనజ హిరణ్మయి కుడిపూడి రాటు పేట, ఉల్లింగి పాలెం, మచిలి పట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ కృష్ణా(ఓల్డ్) ఆంధ్రప్రదేశ్ :- 521001	డోర్ నం.13-266/5ఎ, కనకదుర్గవారి 2వ వీధి, నిజాంపేట్, శక్తిగుడి దగ్గర, మచిలీపట్నం, మచిలీపట్నం కృష్ణా (పాతది) ఆంధ్రప్రదేశ్ - 521001	డిసెంబరు 27, 2022 రూ. 1393122/-	21-ఏప్రిల్-2023

ప్రదేశం: విజయవాడ
తేదీ : 24/04/2023

(అధీకృత అధికారి)
పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
పూర్వం దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన EQUITAS SMALL FINANCE BANK LIMITED, VIJAYAWADA వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదిఏమనగా, నాక్షయింటు వద్దకు కృష్ణాజిల్లా, ఉయ్యూరు(మం), ఆకునూరుగ్రామ కాపురస్తులు నందం నాగేశ్వరరావుగారి కుమారుడు మహేష్ కుమార్ గారు ది.05-09-2002న డిటో గ్రామ కాపురస్తులు 1) నరసింహారావు వగైరాల వద్ద నుండి దఖలు దస్తావేజు నెం.2981/2002 యస్.ఆర్.ఓ. ఉయ్యూరు ద్వారా దఖలు పొంది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్న ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దఖలు దస్తావేజు నెంబరు.175/1999 యస్.ఆర్.ఓ. ఉయ్యూరు గల దస్తావేజులు పోయినదని, దొరక లేదనిచెప్పి నాక్షయింటును ఋణముకొరకు సంప్రదించి యున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపైగానీ, పోయిన దస్తావేజులపై గానీ, మంజూరుచేయు ఋణముపైగానీ ఎవరికైన ననూ ఏవిధమైన అభ్యంతరములు, క్షయములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్షయములు తెలియజేయనిచో నిష్కళి ఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్షయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:కృష్ణా డి॥, ఉయ్యూరు సబ్ డి॥, ఉయ్యూరు(మం), ఆకునూరు గ్రామ రీ.సర్వే నెంబర్ 172/3, డోర్ నెంబర్ 2-17 చ.గ.338.కీలు స్థలము అందలి ఇంటికి హద్దులు:తూర్పు: పంచాయతీ బజారు, దక్షిణం:నందం రాఘవులు గారి ఇంటి స్థలము, పడమర: కాకాని సీతారామయ్య గారి స్థలము, ఉత్తరం: వెలగపూడి నాగభూషణం గారి స్థలము.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ. తేది: 24-04-2023

కెఎల్ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఫేస్-3 పరీక్షా ఫలితాలు విడుదల

- ఈనెల 27 నుంచి అడ్మిషన్స్ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన కెఎల్ ప్రవేశ పరీక్షా ఫలితాలను యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ సారధివర్మ సోమవారం విడుదల చేశారు. విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సాహించే లక్ష్యంతో మూడు విడతలుగా జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాశారని అన్నారు. అలాగే పాలిటెక్నిక్ డిప్లొమో కోర్సు చదివి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్షా ఫలితాలను కూడా విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను కెఎల్‌యూ (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కేఎల్‌యూనివర్సిటీ.ఇన్) వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని, అడ్మిషన్స్ కౌన్సిలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈనెల 27వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో కెఎల్ ఇంజనీరింగ్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ కన్వీనర్ డాక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ లీగల్ : బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) న్యాయవాది, జనసేన పార్టీ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి అయిన బత్తిన హరిరామ్ పై గూడూరు మండలం, ఆకుమర్రు లాకు వద్ద కొంతమంది అమానుషంగా చెట్టుకి కట్టేసి తీవ్రంగా గాయపరచిన ఘటనపై బీబీఏ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ ఘటనపై బీబీఏకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్‌లకు చెందిన న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. న్యాయవాది హరిరామ్‌పై జరిగిన దాడిని బీబీఏ తీవ్రంగా ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీబీఏ అధ్యక్షుడు కె.బి.సుందర్, ఉపాధ్యక్షుడు పుప్పాల శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి నరహరిశెట్టి జ్యోతి, బీబీఏ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-వీరులపాడు: ఉపాధి హామీ కూలీలకు వీరులపాడు ఎండిఓ కార్యాలయం నందు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లను సోమవారం ఎంపీపీ కోటేరు లక్ష్మి అందజేశారు. ఎండాకాలంలో ఎండ తీవ్రతకు కూలీలు ఇబ్బంది పడకుండా అనేక రకాల ఏర్పాట్లు చేసినట్లు ఎంపీపీ కోటేరు లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి దేవి, ఏపీఓ, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో తుస్సుమన్న... సవాళ్లు ప్రతిసవాళ్లు లొల్లి

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని టీడీపీ, వైయస్సార్సీపీ నేతల మధ్య కాకరేపిన సవాళ్ళు ప్రతిసవాళ్ళు చివరికి అధికార పార్టీ అత్యుత్సాహంతో చివరికి తుస్సుమంది. తీరా సోమవారం ఉదయం 9 గం.లకు బోసుబొమ్మ సెంటర్ లో భారీగా మోహరించిన పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి, అప్రకటిత కర్ఫ్యూ విధించడంతో పాటు, స్థానిక బైపాస్ రోడ్డు నుంచి, పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో కూడా రాకపోకలు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తాము చర్చలకు సిద్ధమని వైయస్సార్సీపీ నేతలు, తెలుగుదేశం నాయకులు సిద్ధ మవడంతో పోలీస్ లు వైకాపా నాయకులను గృహనిర్బంధంలో ఉంచారు. తెలుగుదేశం నాయకులు చర్చా వేదిక చాయలకు కూడా రాకుండా హౌస్ అరెస్టు చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీనితో బహిరంగ చర్చకు అవకాశం లేకుండా పోయింది.

ఉపాధిహామీ పనిదినాలు పెంచాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 24, 25 తేదీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు అలాగే కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించే సందర్భంగా మచిలీపట్నం ధర్నా చౌక్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో కొద్దిసేపు ధర్నా చేసి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సుధాకర్, అద్దంకి కమల, తాళ్లూరి ప్రశాంతరాజ్, ఇంటూరి గజేంద్ర, జుజ్జువరపు వీరాంజనేయులు, వంగేవరపు రవితేజ, జుజ్జువరపు ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విషకౌగిలి నుంచి దేశాన్ని రక్షించుకుందాం

-సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర, విజయవాడ రూరల్: మతోన్మాదంతో బరితెగించిన బీజేపీ తన విష కౌగిలిలో దేశాన్ని కర్కశంగా నలిపేస్తూ భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని సమాధి చేస్తున్న అత్యంత ప్రమాదకర ప్రస్తుత పరిస్థితుల్లో మన దేశాన్ని రక్షించుకోవటం ప్రతి భారతీయుని కర్తవ్యంగా భావించి ఉద్యమ బాట పట్టాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. బీజేపీ హఠావో- దేశ్ కి బచావో అనే నినాదంతో సీపీఐ, సీపీఎంలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార ఉద్యమాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి లో సోమవారం జరిగిన ప్రచార భేరి కార్యక్రమానికి స్వయంగా నాయకత్వం వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటు వ్యక్తుల పరం చేసి మొత్తం దేశ సంపదను గంపగుత్తగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కి పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు, ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజీలను తుంగలో తొక్కారని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం దేశాన్ని సర్వ నాశనం చేస్తుందని మండిపడ్డారు. తెలుగు ప్రజలు త్యాగాలు చేసే సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేస్తుందని, రాష్ట్రానికి ఇంత నష్టం జరుగుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం బెల్లం కొట్టిన రాయిలా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రచార భేరి కార్యక్రమం ద్వారా ఎండగట్టారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు అవిశ్రాంతంగా పోరాడాలని మహిళా సమాఖ్య జిల్లా నాయకులు సిహెచ్ దుర్గా కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల కార్యదర్శి ఉప్పెన నరసింహారావు, గ్రామ శాఖ కార్యదర్శి ఇస్లావత్, బుడ్డియ్య (సాంబయ్య), స్థానిక నాయకులు భూక్య దేశాయి, కొంచెం నాగయ్య, ఇస్లావత్ లాల్ సాంగ్, దుర్గా విజయ్, బాణావతి కుమారి, రావూరి తిరుపతమ్మ, ఇస్లావతు పాప, రాయప్ప, రావూరి నాగేశ్వరరావు, కొండ, రావూరి శ్రీను, తుపాకుల సురేష్, రావూరి రమణ, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని గద్దె దించాలి

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ ప్రజల మధ్య చీలికలు తెస్తున్న మతోన్మాద బీజేపీని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ మోదీ హఠావో! దేశ్ కి బచావక్షి!! నినాదంతో సీపీఐ, సీపీఎం చేపట్టిన ప్రచార భేరిని 9వ సోమవారం ఆయన ప్రారంభించారు. పాత రాజరాజేశ్వరిపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే వంటి సంస్థల్ని ప్రైవేటీకరిస్తున్నారని చెప్పారు. తద్వారా సామాజిక న్యాయానికి విఘాతం కలుగుతుందన్నారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నల్లధనాన్ని బయటకు తెస్తామని హామీ ఇచ్చిన మోదీ ఆ దిశగా చర్యలు తీసుకోకుండా పెద్ద నోట్లు రద్దు చేసి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరిస్తే దేశ సార్వభౌమత్వం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమ్మేయటమే విశాఖ ఉక్కుని ప్రైవేటీకరణ చేయడం ద్వారా తెలుగువారి ఆత్మగౌరవాన్ని మంటగల్పటమే. బీజేపీ మోదీ అండతోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెలరేగిపోతున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి ప్రజల నెత్తిన భారాలు వేస్తూ అదాని, అంబానీలకు రాష్ట్ర సంపదను కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు కేంద్రంలో బీజేపీ తీసుకువస్తున్న దుర్మార్గమైన బిల్లులకు వైసీపీ బలపరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు కల్సి వస్తే మోదీని గద్దె దించడం సాధ్యమే అన్నారు. కమ్యూనిస్టులు ఐక్యతతో ముందుకు వెళ్తున్నామని ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. సీపీఎం పశ్చిమ కృష్ణాజిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రాంతీయ పార్టీలను దెబ్బతీసి ఏక పార్టీ పాలనకు ప్రయత్నిస్తున్న నిరంకుశ బీజేపీ మోదీ పాలకు చరమ గీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టులుగా కేంద్రం నిరంకుశ విధానాలపై రాజీలేని పోరు సాగిస్తాం అన్నారు. ప్రచార భేరి 56, 57, 38, 39వ డివిజన్ల ఆధ్వర్యంలో జరిగింది. పాత రాజరాజేశ్వరి పేట, ఎన్టీఆర్ నగర్, కొత్త రాజరాజేశ్వరి పేట, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగుస్తంభాల సెంటర్, కామకోటి నగర్, విద్యాధరపురం ప్రాంతాల్లో ప్రచార బేరి కొనసాగింది.

ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి.భాస్కరరావు, మూలి సాంబశివరావు, బుట్టి రాయప్ప, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, డివి.రమణబాబు, కంచర్ల నాగేశ్వరరావు, దోనేపూడి సూరిబాబు, ఓర్సు భారతి, నగర నాయకులు దుగ్గిరాల సీతారావమ్మ, డి.పుష్ప, పగిడి కత్తుల రాము, గాడి దుర్గారావు, మురుగేషన్ రాము, తమ్మిన దుర్గ, కే.ఆర్.ఆంజనేయులు, లంక గోవిందరాజులు, స్థానిక నాయకులు ఉప్పలపాటి శివప్రసాద్‌రాజు, ఎం.సాయికుమార్, అయ్యప్ప, ఎండి దిల్షా ఎస్.కే.భాష, ఎస్.కే.బాబు, ఖలీల్ బేగ్, రాచాకుల శ్రీనివాస్, అక్కచ్చి, వినుకొండ పెదలాజరు, కె.రాజా, కిషోర్, పి.సూరిబాబు జోసెఫ్, కె.రాంబాబు, జి.భాస్కరరావు, డి.రాజా,ఎ.సూరిబాబు, సీపీఎం నాయకులు బి.రమణ రావు, బి.సత్తిబాబు, టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-నందిగామ రూరల్: ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించి దేశాన్ని కాపాడుకుందామని వామపక్ష నేతలు అన్నారు. మోదీ హఠావో! దేశ్‌కి బచావో!! నినాదంతో బీజేపీ ప్రభుత్వ నిరంకుశ, మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నందిగామ గాంధీ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దొనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి కేంద్రం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఎక్కడ అని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కును హరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ వచ్చాక రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం 1200 ఉందని సామాన్య ప్రజలపై ఎనలేని భారం మోపుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పులు మయంగా మార్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కితే ఆంధ్రప్రదేశ్ కు రాజధాని ఇవ్వలేని ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసిన మోదీ ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నాయని సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేంద్రం నుండి మోదీ సర్కార్ను సాగనంపితేనే సామాన్యుడు ప్రశాంతంగా బతుకుతాడని పేర్కొన్నారు. నందిగామ అభివృద్ధికి మొండితోక బ్రదర్స్ ఎనలేని కృషి చేస్తున్నామని ప్రకటనలకే పరిమితం అయ్యారని అభివృద్ధి శూన్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం పశ్చిమ కృష్ణాజిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న రోడ్లు ధ్వంసం అయ్యాయని ఒక రోడ్డు కూడా రిపేరు చేయలేని పరిస్థితిలో ఉన్న మొండితోక బ్రదర్స్ నవ నందిగామ నిర్మాతలని ప్రకటనలు చేయటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. సుబాబుల్ రైతుల కష్టాలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు,సహాయ కార్యదర్శి కట్టా చామంతి,మండల కార్యదర్శి మన్నే హనుమంతురావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, సీపీఎం మండల కమిటీ సభ్యులు చనుమోలు సైదులు సయ్యద్ ఖాసిం,రవి శేఖర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి.గోపి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అరికడదాం

విశాలాంధ్ర- నందిగామ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టాల్సి అవసరం ఉందని సీపీఐ నాయకులు మన్నే హనుమంతరావు, పొలినీడి నాగభూషణం అన్నారు. సీపీఐ సీపీఎం ఆధ్వర్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా విపరీతల పాడు గ్రామంలో సోమవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు స్థానికులతో మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల కనుసన్నల్లో ప్రధాని నరేంద్ర మోదీ కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. నష్టాల సాకుతో ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ అదానిలకు అప్పజెప్పే పనిలో ఉన్నారని ఆరోపించారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి షేక్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు ఖమ్మం పల్లి శేషగిరి పలువురు నాయకులతో కలిసి కరపత్రాలు పంచారు.

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న మోదీని సాగనంపుదాం

విశాలాంధ్ర-ఎ కొండూరు : కేంద్రంలో మోదీ-అమిత్ షా నాయకత్వం లోని బీజేపీ ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటున్న ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలు తన్నుకుచస్తుంటే గుట్టుచప్పుడు కాకుండా దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతున్నారని మోదీని సాగానంపుదాం అని సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు మేకల డేవిడ్, జెట్టి వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజేపీని తరిమికొట్టి దేశాన్ని కాపాడుకుందాం ప్రచార భేరి సోమవారం మండలంలోని గొల్లమందల తండా గ్రామ పంచాయతీలో కార్యక్రమం జరిగింది. తండా సర్పంచి డి రాముడు, సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణలు ప్రారంభించి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు చేసి భారత రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయుటానికి మూడు నల్ల చట్టాలను తెచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని మెడలు వంచి తెచ్చిన నల్ల చట్టాలను విరోచితంగా పోరాడి ఉపసంహరింపజేసిన రైతాంగ పోరాట స్ఫూర్తితో మోదీని గద్దెదింపే వరకు పోరాడాలని ప్రజలను కోరారు. గొల్లమందల పంచాయతీలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలతో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విదానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు.ఎస్ కె కరీముల్లా, పి ఆనందరావు, ఎ అమ్మిరెడ్డి, రమేష్, సిహెచ్ మణికుమార్, వి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నేటి ప్రచార భేరి

విశాలాంధ్ర-విజయవాడ : మోదీ హఠావో! దేశ్ కి బచావో !! నినాదంతో కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక నిరంకుశ, మతోన్మాద విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార భేరి మంగళవారం ఉదయం 8 గంటలకు 40, 41, 42 డివిజన్‌ల ఆధ్వర్యంలో భవానీపురం బ్యాంకు సెంటర్ వద్ద నుంచి జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు 46, 47 డివిజన్‌ల ఆధ్వర్యంలో సాయిరాం థియేటర్ వద్ద నుంచి జరుగుతుందని పేర్కొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన మొక్కజొన్న పంట

-రైతులను ఆదుకోవాలి రైతు సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర- ఇబ్రహీంపట్నం : కొటికలపూడి లంక భూముల్లో బోర్లకు వున్న వైర్లు షార్ట్ సర్క్యూట్ కావటంతో సుమారు 8 ఎకరాల మొక్కజొన్న పంట కాలి బూడిదైంది. కొటికలపూడి గ్రామానికి చెందిన రైతులు రెంటపల్లి మరియదాసు, రెంటపల్లి కోటేశ్వర రావు లంకలో పది ఎకరాలకు పైగా మొక్కజొన్నను సాగు చేశారు. సోమవారం షార్ట్ సర్క్యూట్ అయి ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో వీరంతా అక్కడికి చేరుకునే లోపే పంట నష్టం జరిగింది. సమాచారం తెలుసుకున్న రైతు సంఘం జిల్లా కన్వీనర్ మల్నీడి యల్లమందరావు సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని కాలి బూడిద అయిన పొలాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఘటన జరగటానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. తమ నోటి దగ్గరకు వచ్చిన పంట పూర్తిగా కాలిపోయిందని, ఎకరానికి 40 బస్తాలు చొప్పున పంట చేతికి వస్తుందని ఆశ పడ్డామని, ఆరు లక్షలకు పైగా నష్టపోయామని రైతులు వాపోయారు. దీనిపై యల్లమందరావు స్పందిస్తూ రైతులు నష్టాల్లో కూరుకుపోతున్న ఈ తరుణంలో ఇలాంటి సంఘటన జరగటం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వం సత్వరమే నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

జగ్గయ్యపేటలో 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : రాష్ట్రంలో జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ,అభివృద్ధి పాలనపై ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. సోమవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడతూ వైఎస్సార్ సీపీ ఏప్రిల్ 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల వద్దకు వెళ్లి మీకు మేం చెప్పింది చేశాం. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,కౌన్సిలర్ సాదుపాటి రాజు,నాయకులు ఫిరోజ్ ఖాన్,కాశీ కిషోర్, దువ్వల రామకృష్ణ,తన్నీరు నాగేంద్ర,మోరే బాబి,శేషం ప్రసాద్,పాటి సాంబ, రామచంద్రుని పేట గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షుడు గాదేల రామారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పనులు కల్పించకుండా వేధిస్తున్నారు: ఫీల్డ్ అసిస్టెంట్

విశాలాంధ్ర-వీరులపాడు: అధికారులు, అధికార పార్టీ నాయకులు గత సంవత్సర కాలంగా తనకు పనులు కల్పించకుండా వేధిస్తున్నారంటూ కొణతాలపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రామిశెట్టి కృష్ణవేణి ఆరోపించారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు నువ్వు మా పార్టీ కాదు, మా పార్టీకి చెందిన వాళ్లే పనులు చేయాలని అంటున్నారని, దానికి ఉపాధి హామీ ఏపీఎం సైతం సహకరిస్తున్నారని అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ ముందు తన గోడును చెప్పుకోగా, గ్రామానికి చెందిన నాయకులు, మండల వైకాపా నాయకులు మా పార్టీ వారే పనులు చేయాలి, నీకు ఇవ్వమని అన్నారని తెలిపింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని రామిశెట్టి కృష్ణవేణి వేడుకుంటుంది.

సిరీస్ రాజు ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం : ప్రముఖ పారిశ్రామిక వేత్త సిరీస్ రాజు ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటన విజయవాడ కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. లబ్బీపేట బృందావనం కాలనీ లో సిరీస్ రాజు ఇల్లు ఉంది. ఆయన మరణించిన తర్వాత నుండి ఆ ఇంటిలో ఏడాది నుండి ఎవరు ఉండటం లేదు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలకొట్టి ఇంట్లో ప్రవేశించారు. ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో స్థానికులు సిరీస్ రాజు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న కృష్ణ లంక పోలీసులు, క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. ఇంట్లో చోరీకి గురైన వస్తువులు తెలియాల్సింది ఉంది. కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ పంచాయతీలే ప్రగతికి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గ్రామాలే ప్రగతికి పట్టు కొమ్మలని స్థానిక సంస్థలు బలోపేతంగా ఉంటే జిల్లా ప్రగతి సాధ్య పడుతుందని ఆరోగ్యం, పారిశ ఉద్యం, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉత్తమ గ్రామ పంచాయితీల ప్రసంశా పత్రాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాతీలుగా ఎన్నికైన గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామల అభివృద్దే దేశ ప్రగతి సాధ్య పడుతుందని పూజ్య బాపూజీ మాటలు అక్షర సత్యమన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, డీపీవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్‌బాబాకు సతీ వియోగం

విశాలాంధ్ర-విజయవాడ:

తెలుగు రాష్ట్రాలలో హైకోర్టు ప్రముఖ అడ్వకేట్ చింతగుంట శ్రీనివాస బాబా సతీమణి సేవాతత్పరాలు సరస్వతి గత రెండు రోజులగా విజయవాడలో ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్తకు తగ్గ ఇల్లాలు గా అనేక ఆధ్యాత్మిక, సేవ కార్యక్రములో చురుకైన పాత్ర వహిస్తున్న సరస్వతి మరణం తమను కలచి వేసిందని కుటుంబ సభ్యులు, సన్నిహితులు హాస్పిటల్ వద్ద కన్నీటి పర్యం అయ్యారు. ఆమె మరణ వార్త తెలిసి మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ ఇంధన సెక్రటరీ కె.విజయనంద్, మాజీ సమాచార కమిషనర్ బి.వి.రమణ కుమార్, మాజీ ఐ.ఏ. ఎస్.అధికారిణి బి.ఉదయలక్ష్మి,పలువురు అధికారులు, న్యాయ వాదులు తదితర ప్రముఖులు ఆస్పత్రికి తరలి వచ్చి ఘన నివాళి అర్పించారు. శ్రీనివాస్ బాబాను ఓదార్చారు. సరస్వతి మృతదేహాన్ని అంబులెన్స్ హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

దేవాలయ భూములు అన్యాక్రాంతం

విశాలాంధ్ర-వీరులపాడు: పెద్దాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఆంజనేయ స్వామి దేవాలయ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలంటూ వీరులపాడు మండల తహశీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో పెద్దాపురం గ్రామానికి చెందిన నిమ్మల రాజేంద్ర తహశీల్దార్ ఆశయ్యకు వినతి పత్రం అందజేశాడు.సదరు భూమి సర్వేనెంబర్ 98/2 లో పొజిషన్ సర్టిఫికెట్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కోర్టులో కేసు వేయగా గౌరవ కోర్టు వారు స్టే ఆర్డర్ ఇచ్చి ఉన్నారని, సదరు భూములు ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని, నాడు- నేడు క్రింద భవనాలు నిర్మిస్తున్నారని ఎంఈఓ ను ఫోన్ ద్వారా, సంప్రదించగా పరిశీలిస్తానని తెలపగా, సదరు కోర్టు వారు ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నారని బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కి స్పందన ద్వారా అర్జీ ఇచ్చినట్లు అర్జీదారుడు తెలిపాడు.

తిరుపతమ్మ అమ్మవారి బోనాల సందడి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అంగరంగ వైభవంగా చిరు వ్యాపారస్తులు తిరుపతమ్మ అమ్మవారికి గత కొన్ని సంవత్సరాల నుండి చిరు వ్యాపారస్తులు ఆధ్వర్యంలో తిరుపతమ్మ అమ్మవారి కి బోనాలు చేసి మొక్కులు తీర్చుముంటారు. ఈ కార్యక్రమం సోమవారం పెనుగంచిప్రోలు గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి తిరుపతమ్మ అమ్మవారికి పాల పొంగళ్ళు పొంగించి పిల్ల పాపలతో బోనాలు చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి చేని రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసుకునే విధంగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారికి బోనాలు చెల్లించుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారస్తులు పొన్నం. హైమావతి.గోపయ్య. వీరగుతుల సోమయ్య పుష్ప .గుర్రాల వెంకటేశ్వరరావు. ఎడ్ల గంగరాజు. లీలమ్మ. నెమలపూడి.ఏసోబు. శ్రీకాంత్.ముదరకోల. కుటుంబరావు.జ్యోతి.చెరుకూరి శ్రీ నివాస్.లక్ష్మీ.దార రాజు. శ్రీనివాసరావు.పొన్నం ఉపేంద్ర. సత్యం.బొడ్డు రమాదేవి.రవి. అజయ్ దంపతులు. ముదరకోల చంద్రమౌళి. కామలమ్మ. చింతకాయ పద్మ నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తిరువూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ళుగా ఈప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్థానిక శాసనసభ్యుడు కె.రక్షణనిధి అన్నారు. విస్సన్నపేటలో రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, మరో రూ.13లక్షలతో నిర్మితమైన మ్యాంగోహబ్ భవనాలను ఆయన సోమవారం ప్రారంభించి, ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. విస్సన్నపేట పంచాయతీలోనే సుమారు రూ.కోటి విలువైన అభివృద్ధి పనులు జరిగాయని, నియోజకవర్గంలో అర్హులైన అందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. మరికొందరు లబ్ధిదారులకు ఇవి అందటంలేదని గుర్తించామని, అందరికీ వచ్చే జూలై నాటికి వీటిని అందజేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, డీసీసీబీ సభ్యురాలు భూక్యా రాణి, తహశీల్దారు కె.లక్ష్మి, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, ఈవోఆర్డీ ఝాన్సీలక్ష్మి, ఈవో బీఎస్ఎస్.శ్రీనివాసరావు, నరేగా ఏపీవో అనూరాధ, మండలపరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు ఓలేటి దుర్గారావు, పట్టణ వైకాపా అధ్యక్షుడు ఎన్.వి.కుటుంబరావు, మండల సారధి అనుమోలు శివబాజి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
V ADDL. DISTRICT JUDGE
AT VIJAYAWADA
E.P.No. 884/2019 IN
A.O.P. No. 91/2016

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd.,
Rep. by its Authorized Signatory
- DHR/Claimant

Vs

Mohmad Kalid Pasha
Srinivas Murthy Dasari
- JDR/ Respondent

NOTICE TO JDR NO.1&2 RESPONDENT

1.Mohmad Kalid Pasha, S/o. Abdul Razak, D.No: 18-10-9/28, Kedarasipeta, Kudusnagar, Vijayawada-520003

2. Srinivas Murthy Dasari, S/o. Krishna Murthy, D.No:18-12-6, 3rd Line, Kedarasipeta, Vijayawada-520003

Take notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR – 1&2. The same is posted to 26-04-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By order of the Hon'ble Court)

D. Anjaneya Prasad, Advocate,
Sri Krishna Devaray Shoping Complex,
Rehman Street, Eluru Road
Vijayawada. Cell-9866104927.

ప్రకటన

నా క్లయింట్ యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, పటమట, డొంకరోడ్డు, శివశంకరనగర్, డోర్‌నెం. 70-2-15, లోకేష్ టవర్స్ ఫ్లాట్ నెం.403రు కాపురస్తులు చలసాని మాధవరావు గారి భార్య యలమంచిలి టాన్యాదేవి గారి సంజాయిషీ పొంది, యావన్మందికి తెలియచేయునది ఏమనగా సదరు యలమంచిలి టాన్యాదేవి గారి తండ్రి గారైన యలమంచిలి కోటయ్య గారి కుమారుడు యలమంచిలి రామయ్య గారు వారి తాలూకు స్థిరాస్తుల విషయమై ది.17-08-1988వ తేదీన వీలునామాను వ్రాయించి, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులో 3వ పుస్తకం, 189వాల్యూం, 3 ల 6 పుటలలో ద.నెం.366/1988రుగా, రిజిస్ట్రేషన్ చేయించినారు. సదరు వీలునామాను ఫోటోస్టాట్ తీయించుటకు గాను ది.20-04-2023 వ తేదిన వారి ఇంటి నుండి పటమట సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మధ్యలో సదరు డాక్యుమెంటుగల కవరు పడిపోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు దస్తావేజాను ఉపయోగించి ఎవరైనా ఎట్టి అన్యాక్రాంతములు చేసిననూ అవి ఏమియు చెల్లవనియూ మరియు సదరు డాక్యుమెంటును ఉపయోగించి ఎవరైనా ఏదైనా లావాదేవీలు జరిపినచో అట్టివారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని ఈ ప్రకటన మూలంగా తెలియచేయడమైనది. సదరు డాక్యుమెంటు దొరికిన వారు క్రింది చిరునామాకు 07 రోజులలోపుల తెలియపరచగలరు. సదరు డాక్యుమెంటు దొరికినవారు మాకు గాని, మా క్లయింటుకు గాని అందజేసినచో తగిన బహుమతి ఇవ్వబడును.

ఇట్లు
వి.వి. బాపయ్య, న్యాయవాది,
డోర్‌నెం.26-6-6, పాపయ్యవీధి,
గాంధీనగర్, విజయవాడ-520003
తేది : 25-04-2023 Cell : 9603075838.
స్థలము : విజయవాడ

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001
ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
విజయవాడ బ్రాంచ్ :పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నం.39-3-1, 2వ అంతస్తు, అంజనేయ జ్యువెల్లర్స్ పైన ఎంజి రోడ్డు, విజయవాడ-520010

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి/లు కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నిబంధన 8(1) అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)కు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు/లు జారీచేయడమైనది. రుణగ్రహీత(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన-8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి, దిగువ వివరించిన ఆస్తిని కింద పేర్కొన్న తేదీలో దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు నెరపరాదనియు మరియు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం మరియు దానిపై రుణఒప్పంద రేటు ప్రకారం వడ్డీకి గాను పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోర డమైనది.

వ. సం.	లోన్ ఎకౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత / హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	మొత్తం బాకీ	స్వాధీనంలోకి తీసుకున్న తేదీ	తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు
1	NHL/VJWD/ 1118/609120 & NHL/V JWD/1118/8 62626 B.O: Vijayawada	పులిపాటి గీత, పులిపాటి రమేష్ కుమార్, గీతా శారీ సెంటర్ & అంబికా కట్ పీసెస్	15/12/ 2022	15-12-2022 నాటికి రూ. 32,26,063.32 (ముప్పై రెండు లక్షల ఇరవై ఆరు వేల అరవైమూడు రూపాయల ముప్పైరెండు పైసలు మాత్రమే)	19-04-2023	ఎం/ఎస్. శ్రీ వాసవి హెూల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ సొసైటీ యొక్క 24173.25 చదరపు గజాల విస్తీర్ణంలో వ్యాపించియున్న డి.నం.494, మున్సిపల్ డోర్ నం.15-11-153, మరియు 15-11-154. గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, మంగళగిరి రోడ్డు, టొబాకో కాలనీ, గుంటూరు గ్రామం, గుంటూరు జిల్లాలో ఉన్న సర్వే నం. డి.నం494 డోర్ నం.15-11-53 మరియు 15-11-154 17.33 చదరపు గజాల విస్తీర్ణం. మరియు ఇందులోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. షాప్ రూమ్ యొక్క 17.33 చదరపు గజాలు లేదా 14.49 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి యున్న నం.307 ఆధారంగా ఉన్న షాపు. హద్దులు: తూర్పు: పేర్కొన్న షాప్ రూమ్ మరియు షాప్ నం. 310 మధ్య ఉమ్మడి గోడ 9.9 అడుగులు, దక్షిణం: పేర్కొన్న షాప్ రూమ్ మరియు షాప్ నం. 308మధ్య ఉమ్మడి గోడ 16.0 అడుగులు, పడమర: 20 అ॥ల వెడల్పు అంతర్గత డ్రైయినేజి రోడ్డు, 6అ॥ల వెడల్పు ఉమ్మడి కారిడార్, 9.9 అ॥లు, ఉత్తరం: పేర్కొన్న షాప్ రూమ్ మరియు షాప్ నం. 306మధ్య ఉమ్మడి గోడ 16.0 అడుగులు. ఈ సరిహద్దుల పరిధిలో దానిమీద ఉన్న అన్ని నిర్మాణాలతో కలిసి 17.33 చదరపు గజాలు లేదా 14.49 చదరపు మీటర్ల విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్ యొక్క ఆర్.సి.సి. షాప్ రూమ్.
2	HOU/VJWD/ 0321/ 876648 B.O: Vijayawada	మనికొండ కిషోర్ కుమార్, రావిళ్ల నారాయణమ్మ & రావిళ్ల సరిత	17/01/2023	17-01-2023 నాటికి రూ. 1,49,70,650/- (ఒక కోటి నలభై తొమ్మిది లక్షల డెబ్బై వేల ఆరువందల యాభైరూపాయలు మాత్రమే)	19-04-2023	గుంటూరుజిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, టౌన్ సర్వే లేదా ఎండార్స్‌మెంట్ టి.ఎస్.నం.900 ప్రకారం దగ్గరి డోర్ నం.2-12-39, డి.నం.68/ఎ4 లోని 500 చదరపు గజాలు (418-06 చదరపు మీటర్లు) విస్తీర్ణం.హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: టీటీపీ. ప్లాన్ ప్రకారం 60 అ॥ల వెడల్పు రోడ్డు. పడమర: మద్దినేని శారద ఆస్తి, ఉత్తరం: యల్లాప్రగడ రుక్మిణమ్మ మరియు ఇతరుల ఆస్తి

ప్రదేశము : విజయవాడ, తేదీ : 19-04-2023 సం/-అధీకృత అధికారి, (ఎం/ఎస్.పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

జిల్లాలో ఒక్క ఎనిమియా కేసు రాకూడదు

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో గర్భవతులు కిషోరా బాలికలు పాఠశాల విద్యార్థులలో ఒక్కరు కూడా ఎనిమియాతో బాధపడకూడదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఆయా శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లాలో గర్భవతులు, కిషోర్ బాలికలు, పాఠశాల విద్యార్థులలో అనీమియాతో ఎంతమంది ఉన్నారు? అనీమియా నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. అనీమియా డేటా పరిశీలించిన కలెక్టర్ జిల్లాలో ఒక్కరు కూడా అనీమీయాతో బాధపడ కూడదన్నారు. పాఠశాలల్లో విద్యార్థులందరూ జగనన్న గోరుముద్ద కింద రాగి జావ వంటి పోషక ఆహారం, మధ్యాహ్నం భోజనం తీసుకునే విధంగా చూడాలని, భోజన అనంతరం వారికి ఐరన్, జింక్ మాత్రలు అందించాలని, అనీమియా నివారణకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా వైద్య ఆరోగ్య, విద్య, డిఆర్డిఏ, డి ఎల్ డి వో అధికారులు సంయుక్తంగా చర్చించి అనీమియా కార్యక్ర మాన్ని పర్యవేక్షించుటకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) రూపొందించి సమర్పించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు కు తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ ఆరా తీశారు 104- వాహనాలు జిల్లాలో 31 ఉన్నాయని, వాటి ద్వారా ప్రతి గ్రామం నెలకు రెండుసార్లు వైద్య బృందం సందర్శించేలా, షెడ్యూల్ రూపొందించి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ విజయభారతి డీఈవో తహెరా సుల్తానా పాల్గొన్నారు.

అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డి ఆర్డీవో హాయ్ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులను పిలిపించి వాటిని విధిగా సకాలంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టను పెంపొందించే విధంగా పరిష్కారం ఉండాలన్నారు. కసారి పరిష్కరించిన అర్జీలు మళ్ళీ మళ్ళీ రాకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఏ డ్వామా పీడీలు పిఎస్ఆర్ ప్రసాద్, జి. సూర్యనారాయణ జెడ్పి సీఈవో జ్యోతిబసు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిపిఓ ఎస్వీ నాగేశ్వర్ నాయక్, డి ఎం హెచ్ ఓ డా.గీతాబాయి, సిపిఓ వై. శ్రీలత, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికార అధికారి సరస్వతి బీసీ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి కేబీఎన్‌లో మహిళలకు చేతివృత్తుల్లో శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి మహిళలకు వివిధ చేతి వృత్తుల్లో ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఈ సందర్భంగా ఆ కళాశాల కమిటీ కార్యాలయ ప్రాంగణంలో శిక్షణా తరగతుల పోస్టర్‌ను తూనికుంట్ల శ్రీనివాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి మహిళలకు వివిధ చేతి వృత్తుల్లో శిక్షణనిస్తు వారిని తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. అదే క్రమంలో ఈ ఏడాది సైతం ఈ నెల 25వ తేదీ నుంచి శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. డీటీపీ, బ్యూటీషియన్, టైలరింగ్, ఫ్యాషన్ స్టైలింగ్, మగ్గం వర్క్ మొహింది డిజైన్స్, ఫుడ్‌రెసెపి, డాన్స్, కంప్యూటర్ కోర్సు (ఫండమెంటల్స్) బాలురకు స్పోకెన్ ఇంగ్లీష్, డాన్స్, వేదిక్ మాథమెటిక్స్,పెయింటింగ్ అండ్ డ్రాయింగ్, సింగింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే బాలికలకు స్పోకెన్ ఇంగ్లీష్, స్పోకెన్ హిందీ, పెయింటింగ్ అండ్ డ్రాయింగ్, వేదిక్ మాథ్‌మెటిక్స్, కంప్యూటర్ బేసిక్స్, డీటీపీ, సింగింగ్ తదితర అంశాల్లో శిక్షణా తరగతులను నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, అధ్యాపకులు వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఓరియెంట్ ఎలక్ట్రిక్ నుంచి బీఈఈ-5 స్టార్ రేటెడ్ బీఎల్‌డీసీ ఫ్యాన్లు

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట): భారతీయ వినియోగదారులకు ఇంధన సామర్థ్యం కలిగిన పూర్తి శ్రేణిలో బీఎల్‌డీసీ ఫ్యాన్లలను అత్యంత అందుబాటు ధరల్లోని పరిష్కారాలను అందించాలనే లక్ష్యంలో భాగంగా ఓరియెంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఫ్యాన్లతో పోలిస్తే ఓరియెంట్ యొక్క 5 స్టార్ రేటెడ్ బీఎల్‌డీసీ ఫ్యాన్లు 50 శాతం వరకూ తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటాయ"న్నారు. తద్వారా గాలి పంపిణీలో ఎలాంటి రాజీలేకుండా గణనీయంగా విద్యుత్ బిల్లులను సైతం ఆదా చేసుకోవచ్చు. అత్యధిక రేటింగ్‌ను బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్ (బీఎల్‌డీసీ) ఫ్యాన్లు అందిస్తాయన్నారు. సంప్రదాయ మోటర్స్‌లా కాకుండా విద్యుత్‌ను శాశ్వత అయస్కాంతాలు దీనిలో సరఫరా చేస్తాయి. ఇవి ఎలక్ట్రోమాగ్నెటిక్ ఇండక్షన్ కలిగి ఉంటాయి. దీనికి తోడు బీఎల్‌డీసీ ఫ్యాన్లు అత్యధిక మన్నికనూ కలిగి ఉంటాయన్నరు.

పాదచారులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : వేసవి తీవ్రత దృష్ట్యా పాదచారులకు ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం బి ఆర్ టి ఎస్ వాకర్ క్లబ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ పురం మారుతి వ్యాయామ శాల ప్రాంతం లో జిల్లా వాకర్ క్లబ్ గవర్నర్ డి వి యస్ రామ లింగ రాజు చేతుల మీదుగా నిర్వహించారు. దాత శ్రీ పల్లెర్ల పుల్లా రెడ్డి సతీమణి కే శే లక్ష్మి పేరున 200 ప్యాకెట్ల చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం అభినందించదగ్గ విషయమని క్లబ్ అధ్యక్షులు గుర్రం ఏడు కొండలు అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా వాకర్ క్లబ్ గవర్నర్ డి వి యస్ రామ లింగ రాజు,జిల్లా కేబినెట్ కార్యదర్శి పి వి డి ప్రసాద్, కోశాధికారి సాయి బాబు లను క్లబ్ సభ్యులు సత్కరించారు.ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం కు సహకరించిన అందరికీ ధన్యవాదాలు క్లబ్ కార్యదర్శి కొండా య గుంట రాము ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమం లో క్లబ్ కోశాధికారి డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,విశ్వేశ్వరయ్య,పి,రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మూడవ ఎడిషన్ ఎంఎస్‌ఎంఈ హానర్స్‌ను ప్రకటించిన ట్యాలీ సొల్యూషన్స్

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు వ్యాపార నిర్వహణ పరిష్కారాలను గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్న ట్యాలీ సొల్యూషన్ ఇప్పుడు తమ మూడవ ఎడిషన్ ఎంఎస్ఎంఈ హానర్స్‌ను ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరాలు, విభాగాల వ్యాప్తంగా అసలైన ప్రభావం చూపే వ్యక్తులు, సంస్థలతో పాటుగా ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే అసంఘటిత రంగంలోని హీరోలను వేడుక చేయడానికి ఒక సమగ్రమైన గుర్తింపుగా నిలుస్తుందనీ వివరించారు

రాంకో సంస్థల వ్యవస్థాపకులు రామస్వామి రాజా జయంతి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : రాంకో సంస్థల వ్యవస్థాపకులు మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త కీ"శే"లు పి.ఏ.సి రామస్వామి రాజా 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంకో సిమెంట్ యాజమాన్యం, కార్మికులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ సామినేని ఉదయభాను,మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంకో సంస్థ వ్యవస్థాపకులు అయినా పి.ఎ.సి రామస్వామి రాజా ఆ సంస్థ ద్వారా కొన్ని వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించారని అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఆ సంస్థ ఎన్నో సేవలను అందించారని తెలిపారు.అనంతరం రాంకో సంస్థ వారు ఏర్పాటుచేసిన నూతన వస్త్రాల పంపిణీని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, తాతయ్య ల చేతులమీదుగా నిరుపేదలకు అందించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మద్రాస్ సిమెంట్స్ యాజమాన్యం,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ పురస్కారాలు

విశాలాంధ్ర గంపలగూడెం : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీ సర్పంచులకు బహుమతి ప్రధానం గావించారు ప్రథమ బహుమతి పెద్ద కో మెర గ్రామ సర్పంచ్ వేములు. కస్తూరి, ద్వితీయ బహుమతి గంపలగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ కోట .పుల్లమ్మ, తృతీయ బహుమతి నెమలి గ్రామపంచాయతీ సర్పంచ్ దుబ్బాక. రామకృష్ణ ,మరియు ఆ గ్రామాల గ్రామ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి, ఎంపీపీ గోగుల మూడీ. శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట .సామ్యూల్, ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి ,తాసిల్దార్ జి .బాలకృష్ణారెడ్డి, ఈ వోపిఆర్డి డి .బాబురావు లు ఘనంగా దృశ్యాలువలతో, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే హాస్పిటల్‌లో ఉచిత ఫైబ్రో స్కాన్ (లివర్) స్క్రీనింగ్ క్యాంపు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే హాస్పిటల్‌లో రైల్వే ఉద్యోగుల కోసం రేడియాలజీ బ్లాక్‌లో సోమవారం ఉచిత ఫైబ్రో స్కాన్ (లివర్) స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. రైల్వే హాస్పిటల్ జైడస్ లైఫ్ సైన్సెస్‌తో కలిసి రైల్వే ఉద్యోగుల కోసం ఈ ఉచిత లివర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించింది. దీనిని రైల్వే ఆసుపత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌరిబాల ప్రారంభించారు. ఈ శిబిరంలో స్థూలకాయులు, దీర్ఘకాలిక మద్యపానం చేసేవారు, అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్న వ్యక్తులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, హెచ్‌బివి/హెచ్‌సివి ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగులకు ఫ్యాటీ లివర్/లివర్ ఫైబ్రోసిస్,సిర్రోసిస్ పరీక్షలు నిర్వహించారు. ఫైబ్రో స్కాన్‌లో అసాధారణ స్కోర్‌తో బాధపడుతున్న వారిని డాక్టర్ కె. సునీల్ చికిత్స అవసరమైన వారిని కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌కు పంపారు. ఈనెల 20న ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా 100 మందికి పైగా ఉద్యోగులు,రోగులకు హైపటైటిస్ బి సర్ఫేస్ యాంటిజెన్,హెపటైటిస్ సి రక్త పరీక్ష పరీక్షలు,కౌన్సెలింగ్ నిర్వహించారు. దానిలో 'జాగ్రత్తగా ఉండండి, రెగ్యులర్ లివర్ చెకప్ చేయండి, ఫ్యాటీ లివర్ ఎవరినైనా ప్రభావితం చేస్తుంది అని విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఎస్ డాక్టర్ ఎల్. రవికాంత్,డాక్టర్ ఎం జైదీప్,పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి వితరణ

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని పోలంపల్లి గ్రామంలో సోమవారం స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో స్వర్గీయ పసుమర్తి లక్ష్మాద్రి రాజారత్నం జ్ఞాపకార్థం వారి మనవడు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు 10116 రూపాయలను గ్రామంలోని సీతారామాంజనేయ దేవస్థానం అభివృద్ధికి అందచేసారని అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాటి శ్రీదేవి పోలంపల్లి ఆలయ అభివృద్ధి సభ్యులు దేవి శెట్టి రాంప్రశాంత్, రవి కుమార్, పసుమర్తి నరసింహారావు, కంభంపాటి వెంకయ్య, బండ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : జాతీయ పంచాయతిరాజ్ దినోత్సవం పురస్కరించికొని పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు జాతీయ పంచాయతీరాజ్ ది నోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్తాయి అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించటమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎం పిపి మార్కపుడి.గాంధీ. హాజరు అయినారు. ఈ కార్యక్రమంలో 9 థీమ్స్ లో 1వ, 2వ, 3వ మండల స్తాయి అవార్డ్స్ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి,కె. సిద్దా రెడ్డి. పెనుగంచిప్రోలు పంచాయతీ ఈఓ జి. శ్యాం కుమార్, పి. చిన్న సాయి, జూనియర్ సహాయకులు మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాలపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలి: దేవినేని ఉమా

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ శక్తి నగర్ లోని కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ ల విగ్రహాల చేతి కర్రను, కళ్ళజోడును ధ్వంసం చేసిన జాతి ద్రోహులను వెంటనే అరెస్ట్ చేయాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఆధారంగా ద్రోహులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, జెడ్ ప్లస్ భద్రత ఎన్ ఎస్ జి కమాండో చీఫ్ సంతోష్ కుమార్ తల పగలగొట్టారని అయినా కేసులు పెట్టిన దాఖలాలు ఎక్కడా లేవని అన్నారు. చంద్రబాబు మీద దాడి జరిగితే వారి పైనే కేసులు బనాయించారని, రాళ్ళు వేసిన వాళ్ల మీద మాత్రం తూతూ మంత్రంగా కేసులు పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో స్పందన

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. తన ఆస్తి పనులను రాయించుకున్న తదుపరి భార్య పిల్లలు తమను ఇంటి నుంచి గెంటేసారని వృద్ధాప్యంలో పూట గడవక అనారోగ్య సమస్యలతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని తిరుగు అశోక్ నగర్ చెందిన సింగంశెట్టి వరప్రసాద్ ఆర్డీవో ప్రసన్న లక్ష్మికి ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య శరణం అని పేర్కొన్నారు. పలువు రైతులు రెవిన్యూ సంబంధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.

పంచాయతీ సర్పంచులకు సత్కారం

విశాలాంధ్ర-తిరువూరు: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఎంపీపీ గద్దలభారతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండలంలో గ్రామ పంచాయతీల ప్రగతిని ఎంపీడీవో నాగేశ్వరరావు వివరించారు. పంచాయతీల అభివృద్ధికి స్వయం సమృద్ధికి ఆర్థిక పరిపుష్టికి కృషి చేస్తున్న పలు గ్రామాల సర్పంచులను సన్మానించారు. ఈవోపిఆర్డి వెంకటరత్నం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పందన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి స్వీకరించిన ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలకు తగిన కారణాలు తెలపాలని, ఎక్కువగా నమోదవుతున్న వినతుల అంశాలను ప్రాంతాల వారీగా విశ్లేషించుకుని భవిష్యత్తులో సమస్యను పునరావృతం కాకుండా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.సుహాసినీ, డీపీవో జే.సునీత, అగ్రికల్చర్ జేడీ ఎస్.నాగమణిమ్మ, హౌసింగ్ పీడీ రజనీకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ డీవీ.రమణ పాల్గొన్నారు.

గడువులోగా పరిష్కరించాలి : మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్పందన అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులతో కలిసి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీదారుని సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నగర పాలక సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాల్లో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని సూచించారు. ఈ స్పందన కార్యక్రమంలో ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగం-1, పట్టణ ప్రణాళిక విభాగం-8, పబ్లిక్ హెల్త్ విభాగం-8, రెవిన్యూ-3, ఎస్టేట్-1, యూసీడీ పీవో-2 విభాగాలకు సంబంధించిన అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు ఎం.శ్యామల, కేవీ.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి, సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ.ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ డీ.వెంకటలక్ష్మి, యూసీడీ పీవో శకుంతల, జేడీ అమృత్ డాక్టర్ కేబీఎన్ఎస్.లతా, సెక్రటరీ కే.వసంతలక్ష్మి, వీఏఎస్ డాక్టర్ రవిచంద్, ఏడీహెచ్ శ్రీనివాసు, స్పోర్ట్స్ ఇంచార్జ్ డైరెక్టర్ ఓ.శ్రీనివాస్, మేనేజర్ బీ.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నగరాన్ని జీరో మలేరియా పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి

నగరంలో మలేరియాను పూర్తిగా నిర్మూలించి నగరాన్ని జీరో మలేరియా పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర మేయర్ భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. స్థానిక విజయవాడ మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం మలేరియా సిబ్బందికి మలేరియా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణాఫ్రికా ఖండంలో 2001 ఏప్రిల్ 25వ తేదీన 6 లక్షల 27వేల మంది ఒకేసారి మలేరియాతో చనిపోవటం చాలా బాధాకరమని ఆరోజును పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ సమ్మెట్ నిర్వహించి ప్రపంచంలో ఇకపై ఏఒక్కరూ మలేరియాతో చనిపోరాదని 2030 నాటికి ప్రపంచం నుండి మలేరియాను పూర్తిగా తొలగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మలేరియా నివారణకు గర్భిణీలు, చంటి పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అధికారిక లెక్కల ప్రకారం నగరంలో గత రెండేళ్ళుగా మలేరియా పూర్తిగా తగ్గుముఖం పట్టిందని దీన్ని పూర్తిగా నిర్మూలించి మలేరియా రహిత నగరంగా దీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు ఎం.శ్యామల, కేవీ.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి, నగర పాలక సంస్థ బయోలజిస్ట్ డీ.సూర్యకుమార్, సిటీ ప్లానర్ ప్రసాద్, డీసీ డీ.వెంకటలక్ష్మి, యూసీడీ పీవో శకుంతల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముస్లింలపై హెూంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు ఎన్‌సీపీ ఖండన

విశాలాంధ్ర-విజయవాడ : తెలంగాణా పర్యటనలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా ముస్లిం మైనార్టీ వర్గాలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జాతీయ ఉపాధ్యక్షులు జమీల్ అహ్మద్ బేగ్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ వర్గాలపట్ల వ్యవహరిస్తున్న తీరును, కర్నాటకలో అధికారంలో ఉండి ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసిన తీరును, కేంద్రంలో మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ స్కీమ్ రద్దు చేయడం, ముస్లింలను విద్య, ఆదాయాలకు దూరం చేసి ముస్లింలను అణచివేసే ధోరణులను దేశ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీ వర్గాలతోపాటు ఇతర వర్గాలూ గమనిస్తున్నాయని తెలిపారు. బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, తెలంగాణాలో బీజేపీకి చేదు అనుభవం ఖాయమని పేర్కొన్నారు. హిందూ ముస్లిం భాయి భాయిగా ఉండే దేశ ప్రజల మధ్య విభజించు పాలించు సూత్రంలో ముస్లింలను దూరం చేయడం సరికాదని హితవు పలికారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎంతోమంది ముస్లింలు పోరాడారని, నేడు కూడా దేశంకోసం ప్రాణాలర్పించడానికి ముస్లింలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణాలో అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్‌షా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, దేశ వ్యాప్తంగా ముస్లింలు అందరూ ఏకతాటిపై నడిచి బీజేపీకి, బీజేపీకి మద్దతు పలుకుతున్న పార్టీలకు వ్యతిరేకంగా ఓటుచేసి తమ సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు.